**Washington Exposure Notifications (వాషింగ్టన్ ఎక్స్‌పోజర్ నోటిఫికేషన్స్) అంటే ఏమిటి?**

Washington Exposure Notifications (WA Notify (డబ్ల్యూఏ నోటిఫై) అని కూడా అంటారు) అనేది వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయకుండానే స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా, వినియోగదారులను వారు కోవిడ్-19కు ఎక్స్‌పోజ్ అయి ఉండవచ్చని అప్రమత్తం చేసే కొత్త సాధనం. ఇది పూర్తిగా ప్రైవసీని కలిగినది, మీరు ఎవరో లేదా మీరు ఎక్కడికి వెళ్తున్నారో దానికి తెలియదు లేదా అది జాడ తెలుసుకోదు.

**ఇది ఎలా పని చేస్తుంది?**

మీరు WA Notifyని అనుమతించినప్పుడు, మీ ఫోన్ మీకు సమీపంలో ఉన్న వారు ఎవరైనా WA Notifyని అనుమతించివుంటే ఆ వ్యక్తుల ఫోన్‌లతో గుర్తుతెలియని, రహస్య సంకేతాలను మార్పిడి చేసుకుంటుంది. మీకు సంబంధించిన ఎలాంటి సమాచారాన్ని వెల్లడించకుండా ఈ గుర్తుతెలియని సంకేతాలను మార్పిడి చేసుకోవడం కోసం ఈ యాప్ Bluetooth Low Energy (BLE) (బ్లూటూత్ లో ఎనర్జీ (BLE)) సాంకేతికతను ఉపయోగిస్తుంది. గత రెండు వారాల్లో మీకు దగ్గరలో ఉన్న మరొక WA Notify వినియోగదారుకు ఆ తరువాత COVID-19 పాజిటివ్ అని పరీక్షలో తేలి, వారు తమ ధృవీకరణ సంఖ్యను ఈ యాప్‌కు జోడిస్తే, మీరు ఎక్స్‌పోజ్ అయి ఉండే అవకాశం ఉన్నదనే ఒక అజ్ఞాత నోటిఫికేషన్ మీకు అందుతుంది. ఇది మీకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సత్వరమే అందేలా చేసి, మీరు మీ చుట్టుపక్కల వారికి కోవిడ్-19ను వ్యాపింపచేయకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

**ఇది ఎలా సహాయపడుతుంది?**

Exposure Notificationను ఎక్కువ మంది ఉపయోగించడం వలన ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని అధ్యయనాలలో వెల్లడైంది. WA Notifyని ఉపయోగిస్తున్న వారు తక్కువ సంఖ్యలో ఉన్నా ఈ అంటువ్యాధి సోకడాలు, మరణాలు తగ్గుతాయని వాషింగ్టన్ రాష్ట్రంలోని మూడు కౌంటీలపై ఆధారపడిన నమూనాలు తెలుపుతున్నాయి. మాస్కులను ధరించడం, భౌతిక దూరం పాటించడం, చిన్న సమావేశాలను నిర్వహించడం వంటి వాటిలాగే WA Notify కూడా కోవిడ్-19 వ్యాప్తిని నివారించడానికి సహాయపడే మరొక సాధనం.

**నా గోప్యతను ఎలా పరిరక్షిస్తారు?**

WA Notify అనేది Google Apple Exposure Notification సాంకేతికతపై ఆధారపడినది, వినియోగదారు గోప్యతను పరిరక్షించేదిగా దీనిని రూపొందించారు. ఈ వ్యవస్థ Google, Apple, Washington State Department of Health (DOH) (వాషింగ్టన్ రాష్ట్ర ఆరోగ్య శాఖ(DOH)) లేదా మరే ఇతర వినియోగదారులతోనూ షేర్ చేయదు. ఇందులో పాల్గొనడం పూర్తిగా స్వచ్ఛందమైనది. వినియోగదారులు ఎప్పుడైనా దీనిలో పాల్గొనాలని లేదా విరమించుకోవాలని ఎంచుకోవచ్చు.

**నా ఫోన్‌కు WA Notify ఎలా లభ్యం అవుతుంది?**

| **iPhoneలో**, సెట్టింగ్‌లలో ఉన్న Exposure Notificationsను అనుమతించండి: | **Android ఫోన్‌లో:** |
| --- | --- |
| - సెట్టింగ్‌లకు వెళ్ళండి<br>- Exposure Notifications వరకు కిందకు స్క్రోల్ చేయండి<br>- "Exposure Notificationsను ఆన్ చేయండి"ని క్లిక్ చేయండి<br>- యునైటెడ్ స్టేట్స్‌ను ఎంచుకోండి<br>- వాషింగ్టన్‌ను ఎంచుకోండి | - Google Play Store కు వెళ్లండి<br>- Washington Exposure Notifications యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి |

**వాషింగ్టన్ రాష్ట్రం ఈ పరిష్కారాన్ని ఎందుకు ఎంచుకుంది?**

వాషింగ్టన్ రాష్ట్రం Apple/Googleల ఈ పరిష్కారాన్ని సమీక్షించడానికి భద్రత, పౌర స్వేచ్ఛల నిపుణులు, పలు ప్రజాసంఘాల సభ్యులతో కూడిన ఒక రాష్ట్రస్థాయి పర్యవేక్షక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ యాప్ వేదికకు సంబంధించిన నిరూపితమైన విశ్వసనీయత, దృఢమైన డేటా పరిరక్షణ, ఇతర రాష్ట్రాల ఉపయోగం ఆధారంగా ఈ బృందం దీనిని స్వీకరించాలని సిఫారసు చేసింది.